జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 12 | జనవరి | 2025 ◆ పేజీలు : 6



## ప్రజల అవసరాల కోసం భూ సమస్యల పరిష్కారానికి భూ సర్వే

- భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలో మోడల్ గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉండాలి
- జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఒక్కొక్క గ్రామంలో భూ సర్వే
- భూ సర్వే ద్వారా భూ ఆసాములకు భద్రత
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2లో... ▸




# నిండు ప్రాణాలు పోతున్న...

2 లో...

# నిర్లక్ష్యం... నిర్లక్ష్యం...

**పోలీసుల మాట పెడచెవిన పెడుతున్న యువత**

**కన్నవారికి కడుపు కోత**

ఒక ఐడియా తన జీవితాన్నే మార్చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇదే తరహాలో ఆవగింజంత నిర్లక్ష్యం .. కొండంత ప్రమాదకరం.. ప్రమాదరహిత సమాజాన్ని నెలకొల్పాలని పోలీస్ శాఖ నిత్యం శ్రమిస్తున్న ఆ శ్రమకు తగ్గ ఫలితం కనపడడం లేదు. రోడ్డు భద్రతా నియమావళిని పాటించాలని నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదని అవగాహన సదస్సు ఏర్పాటు చేసి చెవులు చిల్లులు పడేలా చెప్పిన కాని చిల్లర వేశాలు వేస్తూ విచ్చల విడిగా వాహనాలను నడుపుతూ నిర్లక్ష్యానికి సాక్షంగా నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నారు.

◆ కొత్తగూడెం, ప్రజాజ్యోతి



## సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి ఒక్కరికి అందించడమే తమ లక్ష్యం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

*దమ్మపేట, జనవరి 11 (ప్రజాజ్యోతి):*

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం మండల పరిధిలోని మారుమూల గిరిజన పంచాయితీ అయినటువంటి పూసుకుంట లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కటుకూరు గ్రామం నుండి ముల్కలపల్లి మండలంలోని రాచన్నగూడెం గ్రామానికి మంజూరు అయిన రోడ్డు మార్గ పనులకు,అత్యాధునిక సాంకేతికతతో నిర్మితమవుతున్న వంతేనలకు కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మారుమూల గిరిజన పంచాయితీ అయినటువంటి పూసుకుంట వాసుల అభివృద్ధి తన చిరకాల స్వప్నం అని తెలిపారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం పామాయిల్ మొక్కను నాటి ఉద్యానవన పంటల సాగు పై గిరిజన రైతులకు దిశా నిర్దేశం చేశారు. ఈ క్రమంలో ఐటిడిఏ నిధులతో ఏర్పాటు చేసిన

మిగతా 2 లో... ▸

## నారాయణపురం రండి..!

- సింగరేణి గెస్ట్ హౌస్ నిర్వహణ పై మంత్రి పొంగులేటి అసంతృప్తి
- కల్లూరు మండలం నారాయణపురానికి ఆదివారం వచ్చి కలవాలని సిబ్బందికి ఆదేశాలు



*కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 11 (ప్రజాజ్యోతి):*

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్వంచలోని సింగరేణి గెస్ట్ హౌస్ నిర్వహణ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాల్వంచ పర్యటనకు శనివారం వచ్చిన ఆయన కాసేపు

మిగతా 2 లో... ▸



# డూ..డూ... బసవన్నా...

◆ భద్రాచలం / ఇల్లందు, ప్రజాజ్యోతి

2 లో..

**కనుమరుగవుతున్న గంగిరెద్దుల సాంప్రదాయం**

**అరుదుగా కనిపిస్తున్న గంగిరెద్దుల విన్యాసాలు**

**ఆదరణ లేక వలసపోతున్న కళాకారులు**

**పెరుగుతున్న పట్టణ సంస్కృతి**

‘డూ..డూ బసవన్నా ఇటు రారా బసవన్నా.. అమ్మవారికి దండం బెట్టు..అయ్యగారికి దండం పెట్టు.. మన పరిమి శ్రీనివాస్ గారికి దండం పెట్టూ రారా బసవన్నా.. రారా బసవన్నా.. అంటూ..గంగిరెద్దులాట మన సంస్కృతిలో ఓ భాగం.. సంక్రాంతి వచ్చిందంటే చాలు.. గంగిరెద్దు లాటలతో పల్లెలన్నీ సందడిగా మారుతాయి. గంగిరెద్దుల సందడి.. డూ..డూ బసవన్నల విన్యాసాలతో గ్రామాలు సందడిగా మారుతుండేవి . నేడు సరదా సరదా పాటలతో గంగిరెద్దులను ఆడించి ప్రజలను సంతోషపెట్టే మేళగాళ్లు కనుమరుగవుతున్నారు. కనుమరుగవుతున్న సాంప్రదాయాలపై ప్రజాజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం..

# నారాయణపురం రండి..!

(మొదటి పేజీ తరువాయి...)

విశ్రాంతి తీసుకునేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎంఎల్ఏలతో కలిసి గెస్ట్ హౌస్ కు వచ్చారు. ఈ సందర్భంలో అక్కడ సిబ్బంది చేసిన ఏర్పాట్లను చూసి అసహనం వ్యక్తం చేశారు. గదులు శుభ్రంగా లేకపోవడం, నిర్వహణలో లోపం ఉండటంతో అక్కడ ఉన్న సిబ్బందిని పిలిపించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయాన్నే కల్లూరు మండలం నారాయణ పురం గ్రామంలోని తన నివాసానికి సింగరేణి గెస్ట్ హౌస్ నిర్వహణ అధికారులు, సిబ్బంది అందరూ రికార్డ్స్ తీసుకుని హాజరు కావాలని ఆదేశించారు.

# సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి ఒక్కరికి అందించడమే తమ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

విద్యుత్ మోటార్లను మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘు రామిరెడ్డి, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,ఐటిడిఏపిఓ రాహుల్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణీశ్రీనివాస్,సహకార సంఘం అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు, అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల అవసరాల కోసం భూ సమస్యల పరిష్కారానికి భూ సర్వే

*కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 11 (ప్రజాజ్యోతి)*

జిల్లాలోని భూ సమస్యలు పరిష్కారానికై చేపట్టాల్సిన చర్యల పై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచారం, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావు పేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి రెవెన్యూ అధికారులతో ఐ డి ఓ సి కార్యాలయం స్టేట్ చాంబర్లో సమీక్షా సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లాకు వచ్చిన మంత్రికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం భూ సమస్యల పరిష్కారానికి భూ సర్వే చేపట్టాలని దానికి గాను సాధ్యాసాధ్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం నియోజకవర్గం భూమి వివరాలను మ్యాప్ ద్వారా పరిశీలించారు. ప్రతి గ్రామంలో భూమి సాగు చేస్తూ జీవనాన్ని సాగిస్తున్న ప్రజలకు వివిధ కారణాలవల్ల భూ సమస్యలు ఉన్నాయని, పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. దీనిలో భాగంగానే గిరిజన జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఐదు నియోజకవర్గాలలో స్థానిక శాసన సభ్యుల సూచన మేరకు ప్రతి నియోజకవర్గంలో ఒక పెద్ద సర్వే నెంబర్ ను తీసుకొని ఆ సర్వే నెంబర్ లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి, అటవీ భూమి, పట్టా భూమి ఉండటం వలన ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన అన్నారు. తరతరాల నుండి అనేక రాజకీయ పార్టీలు వ్యక్తులు అధికారులు వస్తున్నగాని సమస్యకు తగిన పరిష్కారం చూపలేదని, ఈ భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి గాను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. దీనిలో భాగంగా బైఫరిగేషన్ చేయడానికి సాధ్య, అసాధ్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో మంజూరు చేసిన లావణ్య పట్టా రికార్డులు ప్రస్తుత కార్డుల్లో ఉన్న భూమిని సరి చూడాలని ఆదేశించారు. దీని ద్వారా బోగస్ పట్టాలను రద్దు చేయొచ్చని అధికారులకు సూచించారు. జిల్లాలో ఏ సర్వే నెంబర్లు ఎంత భూమి ఉంది పట్టా భూమి ఎంత, అటవీ భూమి ఎంత, ప్రభుత్వ భూమి ఎంత సర్వే ద్వారా తెలిపోతుందని దీని ద్వారా భూ సమస్యల కు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. భూమి సర్వే చేయడానికి గాను అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదునాతన పరికరాలను ఉపయోగించి భూ సర్వే ను ఫిబ్రవరి లో పూర్తి చేయాలన్నారు. భూ సర్వే కు అవసరమైన సర్వేయర్లను నియమించుకోవాలన్నారు. అదేవిధంగా భూ సర్వే ప్రక్రియ కు ప్రత్యేక అధికారిని నియమించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు ఆదేశించారు. రాష్ట్రంలోనే భూ సమస్యల పరిష్కారానికి జిల్లా మోడల్ గా నిలవాలన్నారు. దీని ద్వారా రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారానికి మరియు భూ ఆసాముల కు భద్రత చేకూరుతుందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏడి సర్వే ల్యాండ్, రికార్డ్ అధికారి శ్రీనివాసులు, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, కొత్తగూడెం నియోజకవర్గం తాసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# దూ..దూ బసవన్నా..



**'దూ..దూ బసవన్నా ఇటు రారా బసవన్నా.. అమ్మవారికి దండం బెట్టు..అయ్యగారికి దండం పెట్టు.. మన పరిమి శ్రీనివాస్ గారికి దండం పెట్టూ రారా బసవన్నా.. రారా బసవన్నా.. అంటూ.. గంగిరెద్దులాట మన సంస్కృతిలో ఓ భాగం.. సంక్రాంతి వచ్చిందంటే చాలు.. గంగిరెద్దులాటలతో పల్లెలన్నీ సందడిగా మారుతాయి. గంగిరెద్దుల సందడి.. దూ..దూ బసవన్నల విన్యాసాలతో గ్రామాలు సందడిగా మారుతుండేవి . నేడు సరదా సరదా పాటలతో గంగిరెద్దులను ఆడించి ప్రజలను సంతోషపెట్టే మేళగాళ్లు కనుమరుగవు తున్నారు. ఒకప్పుడు దేదీప్యమానంగా వెలిగిన ఈ సాంప్రదాయం.. ప్రస్తుతం అరుదుగా దర్శనమిస్తోంది. గంగిరెద్దులను ఆడించే కుటుంబాలు ఇతర ఉపాధిని వెతుక్కోవడంతో క్రమంగా ఈ సాంప్రదాయం కనుమరుగవు తోంది. వాస్తవానికి గంగిరెద్దులాట అనేది ఒక జానపద కళారూపం. ఇది ప్రాచీనమైనది. కానీ, గంగిరెద్దులోళ్ల జీవితాలు చీకటి మయమ య్యా యి. అయితే పట్టణీకరణ గంగి రెద్దుల విన్యాసాల మీద కూడా కత్తి గట్టినట్లే అనిపిస్తుంది. పట్టణాలతో పాటు, పల్లెల్లో కూడా పెరుగుతున్న పట్టణీకరణతో గంగిరెద్దుల విన్యాసాలు మాయమవుతున్నాయి. కనుమరుగవుతున్న సాంప్రదాయాలపై ప్రజాజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం..**

◆ భద్రాచలం / ఇల్లందు, ప్రజాజ్యోతి

భారతీయ జీవన విధానంలో పశు సంపదకు ఎంతో ప్రాముఖ్యం ఉన్నది. ఆవును గోమాతగా భావిస్తే.. ఎద్దు.. నందీశ్వరుడిగా పూజలు అందుకొంటున్నది. ఆ పాడి పశువులే ప్రధాన పాత్రధారులయ్యే జానపద కళారూపం "గంగిరెద్దులాట. మన సంస్కృతిలోనూ భాగమైంది. పూర్వకాలం నుంచీ మనుగడలో ఉన్న ఈ కళ..పల్లెవాసులతో పాటు పట్టణ వాసులనూ అలరిస్తున్నది. తెలుగు వారి పండుగలలో సంక్రాంతి పండుగకు ప్రాధాన్యత ఉంది. సంప్రదాయం, సంస్కృతికి అద్దం పట్టే పండుగ సంక్రాంతి. ఆరుకాలం శ్రమించి పండించిన పంటలు చేతికందే సమయంలో ఈ పండుగ రావడంతో గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల కళ్లల్లో ఆనందం వెల్లు విరుస్తుంది. గంగిరెద్దుల విన్యాసాలు సంక్రాంతికే ప్రత్యేకమని చెప్పొచ్చు. అయ్యగారికి దండం పెట్టు.. అమ్మగారికి దండం పెట్టు..అంటూ చెప్పే యజమాని సూచనలకు అనుగుణంగా తల ఊపే బసవన్నలు కొత్త వస్త్రాల అలంకరణలో ఆకట్టుకుంటాయి. ఈ సంప్రదాయం ప్రస్తుతం చాలా అరుదుగా దర్శనమిస్తోంది. వ్యవసాయానికి దన్నుగా ఉండే బసవన్నలు లేకపోవడమే నేడు ఈ పరిస్థితికి కారణమని రైతులు చెబుతున్నారు. పండుగ నెల వచ్చిందంటే బసవన్నలు గ్రామాల్లో తిరుగుతూ.. సందడి చేయడం పరిపాటి. సంక్రాంతికి కొన్ని చోట్ల ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తుంటారు. గ్రామ నడిబొడ్డున ఆటలు ఆడించి ప్రజలను ఆనందింపజేసే వారు. ఇలాంటి గంగిరెద్దుల ఆటకు ఎంతో చరిత్ర ఉంది. ఒకప్పుడు జిల్లాలో కొత్తగూడెం లోని రామవరం లో గంగిరెద్దులను ఆడించేవారు ఉండేవారు..ప్రస్తుతం వారు కూడా కనుమరుగవుతున్నారు.. ఇప్పుడు ఏక్కడో ఒక చోట కనిపిస్తున్నారు.

కోడె గిత్తలకు శిక్షణ ఇచ్చి సంక్రాంతి పండగకు ప్రత్యేక ప్రదర్శనలు చేస్తుంటారు.

### ఆకట్టుకునే అలంకరణ..

గంగిరెద్దుల అలంకరణ ఆకట్టుకునేలా ఉంటుంది. ఉన్నంతలో అందంగా తీర్చిద్దుతారు. బట్టలను బొంతలుగా కుట్టి, వాటికి అద్దాలు పొదుగుతారు. మరింత ఆకర్షణ కోసం చెమ్కీ దండలు జతచేసి, మూపురం నుంచి తోక వరకూ కప్పుతారు. ముఖం దగ్గర రంగుల తోలు కుచ్చు, మూతికి తోలుతో కుట్టిన శిఖమారు కడుతారు. కాళ్లకు గజ్జెలు, మెడలో గంటలు కట్టి బసవన్నను అలంకరిస్తారు. వాటికి ఆడించే కళాకారులూ ప్రత్యేకంగా ముస్తాబవుతారు. నెత్తిన రంగుల తలగుడ్డ, మూతిమీద కోరమీసాలు, చెవులకు కమ్మల జోడు, పాత కోటు, చేతికి వెండి మురుగులు, పంచె ధరించి ఆకర్షణీయంగా కనిపిస్తారు. సన్నాయి. బూర, డోలు, చేతిలో చిన్న కంచు గంట పట్టుకొని ప్రదర్శన నిర్వహిస్తారు. ఆటతో పాటు గాత్రంతోనూ వినోదాన్ని పంచుతారు.

### ఆడిస్తూ.. ఆశీర్వదిస్తూ..

సంక్రాంతి పర్వదినాల్లో ఇంటింటికీ తిరుగుతూ గంగిరె ద్దులను ఆడిస్తారు. తమ ఇంటికొచ్చిన గంగిరెద్దును సాక్షాత్తు నందీశ్వరుడి స్వరూపంగా భావించి ఇంటి వాళ్లు హారతి పట్టి పూజిస్తారు. "దూ..దూ బసవన్న.. రారా బసవన్నా..' అనగానే ఎద్దులు ముందుకు వస్తాయి. "అమ్మవారికి దండం పెట్టూ..అయ్యగారికి దండం పెట్టు ' అనగానే ముందరి కాలెత్తి సలాం చేస్తాయి. "అయ్యగారికి శుభం కలుగుతుందా..? తలపెట్టబోయే కార్యం సఫలమవుతుందా..?' అనగానే గంగిరెద్దులు తలాడించడాన్ని శుభ సూచికంగా, నందీశ్వరుడి దీవెనగా భావిస్తారు. గంగిరెద్దువాళ్లు కూడా ఎద్దు ముందు కాళ్లను ఛాతీమీద పెట్టుకొని ఆడిస్తారు. ఇంటిల్లిపాదినీ తమదైన శైలిలో పొగుడుతూ..ఆశీర్వచనాలు ఇస్తారు.

# నిండు ప్రాణాలు పోతున్న...

# నిర్లక్ష్యం.. నిర్లక్ష్యం...

*కొత్తగూడెం, జనవరి 11 ప్రజాజ్యోతి:*

ఒక ఐడియా తన జీవితాన్నే మార్చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇదే తరహాలో ఆవగింజంత నిర్లక్ష్యం .. కొండంత ప్రమాదకరం.. ప్రమాదరహిత సమాజాన్ని నెలకొల్పాలని పోలీస్ శాఖ నిత్యం శ్రమిస్తున్న ఆ శ్రమకు తగ్గ ఫలితం కనపడడం లేదు. రోడ్డు భద్రతా నియమావళిని పాటించాలని నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదని అవగాహన సదస్సు ఏర్పాటు చేసి చెవులు చిల్లులు పడేలా చెప్పిన కాని చిల్లర వేశాలు వేస్తూ విచ్చల విడిగా వాహనాలను నడుపుతూ నిర్లక్ష్యానికి సాక్షంగా నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. ఇటీవల కాలంలో పోలీస్ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా జాతియ రోడ్డు భద్రతా మాసోత్సవాలు జరిపి ప్రజలను చైతన్య వంతం చేస్తూ రోడ్డు నిబంధనలను పాటించాలని పోలీస్ శాఖకు సహకరించచాలని సానుకూలంగా చెపుతున్నప్పటికీ పెడ చెవిన పెట్టిన యువత నరక బాటను పట్టారు. విచ్చల విడిగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ వారితో పాటు మరి



కొన్ని కుటుంబాలు బలికావడం మనం చూస్తూనే ఉంటాం. ప్రమాదం జరిగితే కాని ఆ కుటుంబ వ్యక్తులకు జరిగిన అన్యాయం ఏంటో అనుభవించే వారికే తెలుస్తుంది. అప్పుడు ఆలోచించి మేల్కొంటే ప్రయోజనం ఉండదు. రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులైతే శరీరంలో కాళ్లు చేతులు కోల్పోతే అంగవైకల్యం కలిగి ఆదరభిమానాలకు దోచుకోకుండా ఆపన్న హస్తం కోసం ఎదురు చూడడమే తప్ప చేసేది ఏమి లేదని తెలుస్తుంది. ఎంతో అల్లారి ముద్దుగా పెంచుకున్న పిల్లలు పెరిగి పెద్దవారై ప్రయోజకులు అవుతారని ఆశపడ్డ ప్రతీ తల్లితండ్రులకు యుక్త వయస్సులోనే ఆ పిల్లలు రోడ్డు ప్రమాద రూపంలో తనువు చాలించడం జీర్ణించుకోలేని విషయం. అయితే కళ్ల ముందే తన సంతానం అనంత వాయువులో కలిసి పోవడం ఆ తల్లితండ్రులకు కడుపు కోత మిగులుస్తున్నారు. నిత్యం పోలీసులు ప్రమాదాలను అరికట్టి విలువైన ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రమాదరహిత సమాజాన్ని రూపొందించాలని సదస్సుల ద్వరా ప్రకటనల ద్వారా చెపుతున్నప్పటికీ పోలీసు మాటలను ఒక్కరైన విని ఆలోచించి మార్పు కనపడితే మరణాలు మచ్చుకు కూడా కనపడవని అంటున్నారు.

### పోలీసుల హెచ్చరికలు బేఖతరు

మైనర్ల చేతికి వాహనాలు ఇవ్వడం హెల్మెట్ ధరించక పోవడం చట్టరిత్యా నేరమని జిల్లా పోలీస్ యంత్రాంగం పలుమార్లు హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ వాహనదారుడు ఆ హెచ్చరికలను బేఖతరు చేస్తూ కోరి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. పిల్లలు వినకపోతే ఏమి పెద్దలైనా విని ఆచరిస్తారని పోలీస్ శాఖ తల్లితండ్రులను సైతం పిలిపించి మైనర్ చేతికి వాహనాలు ఇవ్వరాదని, ప్రమాదం జరిగితే మైనర్లతో పాటు తల్లితండ్రులకు కూడా శిక్ష పడుతుందని హెచ్చరిస్తున్నప్పటికీ పెద్దల్లో మార్పు రాకపోవడం వెనుక నిర్లక్ష్యం మూలంగానే మైనర్ పిల్లల మృత్యువాతకు కారణమవుతున్నారు. ఇప్పటికైనా పెద్దలు ప్రతిమ పూని మా పిల్లల ప్రాణాలు మేమే రక్షించుకుంటామని , ఎట్టి పరిస్థితుల్లో పిల్లల చేతికి వాహనాలు ఇవ్వమని చైతన్యవంతులుగా అవుతారనిన ఆశిద్దం. మైనర్ పిల్లలు నిండు నూరేళ్ళు బ్రతకాలని ఆశీర్వదిద్దాం.

# సింగరేణి సేవా సమితి ద్వారా శిక్షణ

*ఇల్లందు/జనవరి 11, (ప్రజాజ్యోతి):*




సింగరేణి సంస్థ ఏరియా సేవా సమితి ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సేవా అధ్యక్షురాలు వీసం రమ పేర్కొన్నారు. శనివారం సేవా సమితి సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరికి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు నిండాలని ఆకాంక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఇల్లందు ఏరియా సేవా సమితి ద్వారా ఓసి ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులకు సింగరేణి సేవా సమితి చేపడుతున్న ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ్య మహిళలు, టైలరింగ్, మగ్గం, బ్యూటిషియన్ కోర్సులతో పాటుగా ప్రస్తుత మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులను ఎంపిక చేసుకొని వాటిని నేర్చుకొనుటకు ఆసక్తి గల అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, సేవా సమితి కో-ఆర్డినేటింగ్ ఆఫీసర్ కె. సాయి స్వరూప్, సేవా కార్యదర్శి సులక్షణ, సేవా సమితి సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డెర ఓబన్న 207వ జయంతి

## నివాళులర్పించిన బిఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్

*భద్రాచలం టౌన్/జనవరి 11(ప్రజాజ్యోతి):*




భద్రాచలం పట్టణంలోని వడ్డెర కార్మిక సంఘం ఆధ్వర్యంలో వడ్డెర ఓబన్న 207 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వడ్డెర కార్మిక సోదరులకు వడ్డెర ఓబన్న జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ కలిసికట్టుగా ఐక్యంగా ఉండి ప్రభుత్వాల నుంచి వచ్చే రాయితీలు పొందాలని. హక్కులు సాధించాలని అన్నారు..దేశ స్వాతంత్ర పోరాటంలో వడ్డెర ఓబన్న పాత్ర చాలా గణనీయమైందని అన్నారు.

### తెల్లదొరలను గడగడలాడించిన వడ్డే ఓబన్న, కార్మిక వడ్డెర సంఘం

తెల్లదొరలను గడగడలాడించిన చరిత్ర వడ్డే ఓబన్నది అని వడ్డెర సంఘం నాయకులు అన్నారు. ప్రథమ స్వాతంత్ర సంగ్రామానికంటే ముందే వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేనాధిపతిగా బ్రిటిష్ వారి సేనలపై సమరసింహంలా విరుచుకుపడి 3000 మంది బ్రిటిష్ సైనికులను మట్టు పెట్టారన్నారు. దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫిణీ సైన్యాన్ని ఊచకోత కోసి పరుగులు పెట్టించిన ఓబన్నా పోరాటాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల నాయకులు అయినాల రామకృష్ణ,బిద్ది బాబి, వడ్డెర కార్మిక సంఘం నాయకులు గుంజా చెన్నకేశవ, గుంజ లక్ష్మణ్ బాబు,సాయి, రామకృష్ణ, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అథ్లెటిక్ లో గెలుపొందిన కృష్ణవేణికి సన్మానం

*బూర్గంపహాడ్/జనవరి 11 (ప్రజా జ్యోతి):*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక-తాళ్లగొమ్మూరు పంచాయతీ నివాసి కనితి కృష్ణవేణి జనవరి 4,5 తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ కాంపిటీషన్లో 100 మీటర్స్ లో మూడో స్థానం,200 మీటర్స్ లో రెండో స్థానం,లాంగ్ జంప్ లో రెండో స్థానం, 100 రిలేలో మూడవ బహుమతి పూర్తిగా 4 బహుమతులు సాధించిన కృష్ణవేణికి బూర్గంపహాడ్ మండలం బిజెపి పార్టీ కేసగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తాళ్లగొమ్మూరు గ్రామ అంగన్వాడి టీచర్ కణితి కృష్ణవేణికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల నాయకులు కేసగాని శ్రీనివాస్ గౌడ్, బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, చుక్కపల్లి బాలాజీ, దుప్పటి సురేష్, వెలిశెట్టి రామారావు, కోడెబోయిన రవి తదితరులు పాల్గొన్నారు..

# అంబారాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



*భద్రాచలం టౌన్, జనవరి 11(ప్రజాజ్యోతి):*

భద్రాచలం పట్టణం లోని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాని అంటాయి. సంక్రాంతి ప్రాముఖ్యత ప్రాధాన్యత విద్యార్థిని విద్యార్థులకు తెలిసే విధంగా భోగిమంటలు వేసి రంగవల్లి పోటీలు నిర్వహించి చిన్నారులకు భోగి పండ్లు పోసి గాలి పతంగులు ఎగిరేసి ఉత్సాహ వాతావరణంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాస వరప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబు లు మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన గడియలను మకర సంక్రాంతిగా పిలుస్తారని ఇటువంటి మకర సంక్రాంతి దేశానికి వెన్నుముక్కుగా నిలిచే రైతుల పండుగగా గౌరవించాలని కోరారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో అనేక ప్రాంతాలలో ఈ సంక్రాంతి సందర్భంగా అనేక రకాల క్రీడలు నిర్వహించి మన సంస్కృతి సంప్రదాయాలను నేటితరం యువతకు తెలిసే విధంగా కృషి చేస్తారని గుర్తు చేశారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో మన సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన ప్రతీ వేడుక విద్యార్థులకు తెలిసే విధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అనంతరం నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాలలో విద్యార్థిని విద్యార్థులు ఆడి పాడి ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మార్జీ నారాయణ హై స్కూల్లో ముగ్గుల పోటీలు



*ఇల్లందు/జనవరి 11, (ప్రజాజ్యోతి):*

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని ఎమ్మార్జీ నారాయణ హై స్కూల్ లో శనివారం పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఒంగూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి పండుగను తమ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులను అందజేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థుల కోరిక మేరకు లక్కీ డిప్ నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 15 కన్సోలేషన్ బహుమతులను అందజేశామన్నారు. అదేవిధంగా ఇల్లందు పరిసర ప్రాంత ప్రజలందరికీ సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సురేష్, ఆశ్రఫ్, ఆర్తి, సౌందర్య, రేష్మ, పద్మావతి, ఆయేషా, రహిమా, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ ను సన్మానించిన స్వచ్ఛ ఆటో కార్మికులు



*ఇల్లందు/జనవరి 11, (ప్రజాజ్యోతి):*

ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్ రావును శనివారం స్వచ్ఛ ఆటో కార్మికులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా స్వచ్ఛ ఆటో కార్మికులు మాట్లాడుతూ ప్రస్తుత పాలకవర్గంలో 30 మంది కార్మికులకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీకి జాతీయ స్థాయి అవార్డు రావడంలో చైర్మన్, పాలకవర్గం, అధికారుల సూచనలతో తడిపొడి చెత్త వేరు చేయడంలో ఇబ్బందులు కలిగిన వారి సూచన మేరకు పని చేశామని, దేశ వ్యాప్తంగా అవార్డు వస్తుందని భావించలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాజమ్మ , రామారావు, రాజేష్, రాజు, మంగ, పద్మ సంపత్, రెడ్డి, సాల్మన్ రాజ్, రమ, విజయ, మధు వాణి, మహేష్, నాగమణి, మల్లయ్య, నాగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబురాలు

*భద్రాచలం టౌన్/జనవరి 11(ప్రజాజ్యోతి):*



భద్రాచలం శ్రీ చైతన్య పాఠశాలలో సంక్రాంతి - పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు భోగి మంటలు వేసి, గాలి పటాలు ఎగరవేశారు. అనంతరం విద్యార్థులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మధు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో జరుపుకునే సాంప్రదాయ పండుగలలో సంక్రాంతి పండుగ ఎంతో విశిష్టమైన, ప్రాముఖ్యమైన పెద్ద పండుగ అని తెలియజేస్తూ అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ఆట-పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

### ఆకట్టుకున్న రంగవల్లులు, కైట్స్ ఫెస్టివల్



**ఇల్లెందు / జనవరి 11, (ప్రజాజ్యోతి ):**

ఇల్లెందులో సంక్రాంతి శోభ ముందస్తుగానే వచ్చేసింది. పాఠశాలలకు సెలవులు కావడంతో వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు శనివారం రంగవల్లుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థినులు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వస్త్రాలంకరణలతో ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. వివిధ రంగవల్లులతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అంతేకాకుండా కైట్స్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు పతంగులను ఎగురవేస్తూ ఎంజాయ్ చేశారు. పట్టణంలోని మార్గదర్శిని పాఠశాలలో ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. విద్యార్థులు పండుగల విశిష్టతలను తెలుసుకునేలా పాఠశాలలో కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ యాదగిరి రాంబాబు తెలిపారు.

## కారుణ్య నియామకాలకై ముఖాముఖీ



**ఇల్లందు / జనవరి 11, (ప్రజాజ్యోతి ):**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం వీసం కృష్ణయ్య ఆదేశాల మేరకు శనివారం కారుణ్య నియామకాల కోసం మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసులకు జియం కార్యాలయంలో ముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించారు. ఈ సందర్భంగా డిజియం (పర్సనల్ ) జివి. మోహన్ రావు, కెఒసి ప్రాజెక్ట్ అధికారి గోవిందా రావులు మాట్లాడుతూ ఇల్లందు ఏరియా కోయ గూడెం ఓసి నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు వారి కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్ని వివరాలు నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత వైద్యపరీక్షల కొరకు పంపించిన అనంతరం నియామక ఉత్తర్వులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ కె. సాయి స్వరూప్, అజయ్, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఈఓ రమాదేవిని కలిసిన ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్



**భద్రాచలం టౌన్ / జనవరి 11(ప్రజాజ్యోతి ):**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఈవో యల్ రమాదేవిని శనివారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఆల్ పెన్షనర్స్ 2025 సంవత్సర డైరీ, క్యాలెండర్ ను అందజేసి ఆమెను సాలువలతో సన్మానించారు. అనంతరం ఈవో పెన్షనర్లను ఉద్దేశించి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ అయిన మీకు స్పెషల్ దర్శనం తప్పనిసరిగా ఏర్పాటు చేయిస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కేఎస్ ఎల్వీ ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు ఎస్ రాజబాబు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలికి వసుధ ఆర్థికసహాయం

**భద్రాచలం టౌన్/జనవరి 11 (ప్రజాజ్యోతి ):**




భద్రాచలంకు చెందిన హోంగార్డు ఎం. సత్యనారాయణ సతీమణి , బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలైన ఎం. రమకు వసుధ ఫౌండేషన్ ఆర్థికసహాయం అందించింది. అత్యవసరంగా ఆమెకు చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ను ఆర్థిక సహాయం అందించాలని కోరాగా ఇందుకు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు సానుకూలంగా స్పందించి రూ. 10,000 చెక్ రూపంలో అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాస రాజు ద్వారా ఇందుకు సంబంధించిన చెక్కును ఆమె భర్త హోంగార్డు సత్యనారాయణకు భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఏజెన్సీలో విద్యా వైద్య రంగాలకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో సైతం ఇటువంటి సేవలను మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు. బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలు రమకు వసుధ ఫౌండేషన్ ఇప్పటికే రూ.20 వేలు చికిత్స కోసం అందజేయగా రెండో విడతగా రూ 10 వేలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు, సభ్యులు పివి సత్యనారాయణ ఎస్కే షరీఫ్ పాల్గొన్నారు.

## ఖమ్మం రోడ్డు ప్రమాదంలో టేకులపల్లి మండలవాసి మృతి

**టేకులపల్లి, జనవరి 11 ప్రజాజ్యోతి :**





ఖమ్మంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో టేకులపల్లి మండల వాసి బోడ శ్రీనివాస్ మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వెంకట్యాతండా గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామ పంచాయితీ పరిధి వెంకట్యాతండా గ్రామానికి చెందిన బోడ వాస్య, భాగ్యలక్ష్మి కుమారుడు బోడ శ్రీనివాస్ టేకులపల్లి గ్రామ పంచాయితీకి చెందిన బి. మేఘలత అనే బంధువుల అమ్మాయిని సూర్యపేట నుంచి మోటర్ సైకిల్ పై ఇంటికి తీసుకొని వస్తున్న క్రమంలో ఖమ్మం పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద అతివేగంతో వచ్చి సిమెంటు లారీ టైర్ల కింద పడడం ఘోరమైన ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందగా మేఘలతకు ఎడమవైపు భుజం విరగడం జరిగినది. ఎడమ కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. కొత్తగూడెం పాలిటెక్నిక్ కాలేజీలో డిప్లొమ చదువుతున్న శ్రీ నివాస్ పండగ ముందు యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వెంక ట్యాతండా గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఖమ్మం పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ రాగా స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**కొత్తగూడెం, జనవరి 11 (ప్రజాజ్యోతి ):**



స్థానిక కొత్తగూడెం పట్టణంలోని మేదర బస్తీ లోని శ్రీ రాగా స్కూల్ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణం అంతా పూల దండలు, పచ్చని తోరణాలు , బెలూన్లతో , పతంగులతో అలంకరించారు. ప్లే స్కూల్ పిల్లల ఫ్యాన్సీ డ్రెస్సులు అలరించాయి. పిల్లలకు ముగ్గులు, మెహందీ , కైట్స్ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా లక్ష్మీ దేవిపల్లి ఉప సర్పంచ్ లగడపాటి.రమేష్, 20 వ వార్డు కౌన్సిలర్ పూర్ణ , స్టేట్ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ మొగిలి , రైల్వే డిపార్టుమెంట్ నుండి మురళీ, సుదర్శన్ విచ్చేసారు.. ముందుగా అందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ కృష్ణుడికి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టారు.అనంతరం భోగి మంటలు వేశారు.పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు.అతిథులు మాట్లాడుతూ శ్రీ రాగా స్కూల్ మేనేజ్మెంట్ , స్టాఫ్ కలిసి పిల్లలకు విద్య తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ ఇటు చదువుల్లో, పోటీ పరీక్షల్లో , సైన్స్ ఫెయిర్ లో కూడా తీర్చి దిద్దుతూ రాష్ట్రం లోనే ముందంజలో వుందన్నారు..బహుమతులు సాధించిన వారిలో ఫస్ట్ ప్రైజ్ లు: చాణక్య , సిమా రుహిన్,లిక్షిత్ , కైరున్నిస్స, సెకండ్ ప్రైజ్ లు: శివ శంకర్,శిరిన్,హర్షిణి, జాహ్నవి ,థర్డ్ ప్రైజ్ లు: నీరజ్ , నైన ప్రియ , సోనియా, కీర్తి , స్వాతి లు గెలుచుకున్నారు. ఈ బహుమతులు అతిథులతో కరస్పాండెంట్ మల్లారపు.వరప్రసాద్ మరియు కవితలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్య ,కౌశర్ , సర్వేశ్వర రావు , రాంసింగ్ , గాయత్రి , నాగమణి , జ్యోతి , అనుష , ధన లక్షి , శోభ , నౌషిన్, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ శత వర్ధంతి మహా సభ పోస్టర్ ఆవిష్కరణ

### కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభను జయప్రదం చేయండి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్

**ములకలపల్లి, జనవరి 11, ప్రజాజ్యోతి:**



మండలంలోని జగన్నాధపురం గ్రామం లో మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభ గోడ ప్రతిని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ మాట్లాడుతూ జనవరి 21,2024 నాటికి మార్క్సిస్ట్ మహోపాధ్యాయులలో ఒకరైన కామ్రేడ్ లెనిన్ అమరుడై వంద సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా సంవత్సర కాలం పాటు 2024 జనవరి 21 నుండి 2025 జనవరి 21 వరకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకత్వంలో, తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఆయన కృషిని తెలియజేయాలనీ, రచనలను అధ్యయనం చేయాలని, సభలు, సమావేశాలు నిర్వహించాలనీ పిలుపునిచ్చిందని అన్నారు. ఈ నెల 221న, హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సభలో మాస్ లైన్ పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యమ్మాన్ని పార్టీ శ్రేణులు, విప్లవ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు యర్రగొర్ల రామారావు, నకిరకంటి నాగేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు బజ్జూరి రాజేశ్వరరావు, వరికూటి కృష్ణ, పలగాని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాలను కలుపుకొని కొత్తగూడెం కార్పొరేషన్ చేసే ఆలోచన విరమించుకోవాలి

### సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సభావత్ శ్రీనివాస్ నాయక్



**కొత్తగూడెం, జనవరి 11 (ప్రజాజ్యోతి):**

ఏజెన్సీప్రాంతాలనుకలుపుకొని కొత్తగూడెంకార్పొరేషన్‌చేసేఆలోచన విరమించుకోవాలని సేవాలాల్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస నాయక్ అన్నారు. శనివారం కొత్తగూడెం పట్టణ కేంద్రంలో జరిగిన సేవాలాల్ సేనముఖ్యనాయకులుసమావేశంలో మాట్లాడుతూ కొత్తగూడెం పరిధిలోని రామవరం , పాల్వంచ ఏజెన్సీ ప్రాంతం,సుజాతనగర్‌మండలపరిధిలోని ఏడు గ్రామపంచాయతీ లను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం మమ్మాటికి గిరిజన హక్కులను, హరించడమే అవుతుందని వారు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే గిరిజనులకు రావాల్సిన ఫలాలు, హక్కులు, చట్టాలు నీరు గారే ప్రమాదం ఉందన్నారు. కార్పొరేషన్ వ్యవస్థకు కార్పొరేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ధి చేకూరే విధంగా ఈ ఏర్పాటు ఉందని ఆయన ధ్వజమెత్తారు. గిరిజన చట్టాలు హక్కులను కాలరాసే విధంగా మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల 1/70 పిసా చట్టాల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారుతుందని, ఉపాధి గ్రామీణ పథకం గిరిజనులు, రియల్ ఎస్టేట్ ,కార్పొరేట్ శక్తులతో గిరిజనేతరుల మెప్పు కోసమే కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు తెరమీదకు తీసుకోస్తున్నారని చెప్పారు. దీన్ని తిప్పికొట్టడానికి ఈనెల 20న సేవాలాల్ సేన ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమానికి పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేనభద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ బద్రు నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ నాయక్. విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు నాగేష్. సేవాలాల్ సేన సుజాతనగర్ మండల అధ్యక్షులు రమేష్ నాయక్ వంశీ రాథోడ్, రాజా నాయక్ వీరేందర్ నాయక్ వినోద్ నాయక్ ప్రశాంత్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే దొంగతనాలకు పాల్పడుతున్న కేటుగాళ్లు

### బంగారం,వెండి వస్తువులు, నగదు మాయం

**జూలూరుపాడు ,జనవరి 11 (ప్రజా జ్యోతి )**

మండల పరిధిలోని మాచినేని పేట తండా కు చెందిన మాలోత్ రాజ్య తన కొడుకులైన మాలోత్ సోముల నాగేశ్వరరావులకు వరుసగా ఇండ్లు కట్టించాడు ఈ క్రమంలో కూలి పనులకు వెళ్లే ఆ కుటుంబాలు ఉదయం ఇండ్లకు తాళం వేసి కూలి పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వస్తుంటారు. కూలి పనులు ముగించుకొని ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగల కొట్టి ఉండటంతో ముగ్గురు అవాక్కయ్యారు.వారికిఅనుమానంవచ్చివారి ఇండ్లలోకివెళ్లి చూస్తేవారిముగ్గురి ఇండ్లలో ఉన్న బీరువాలు కూడా పగలు కొట్టి ఉన్నాయి. వారు కష్టపడి కొనుక్కున్న చిన్న చిన్న బంగారు వస్తువులు వెండి వస్తువులు నగదు కనిపించకపోయేసరికి చుట్టుపక్కల ఆరా తీశారు. ఎక్కడ దొంగల ఆచూకీ కనిపించలేదు. జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ని ఆశ్రయించి 10 పట్టపగలే జరిగిన ఈ ఘటనపై ఫిర్యాదు చేశారు,మాలోత్ రాజ్య మరియు మాలోత్ సోమ్లా, మాలోత్ కరుణ లకు చెందిన రెండున్నర తులాల బంగారం వస్తువులు 53 తులాల వెండి వస్తువులు తోపాటు 6 వేల రూపాయలు నగదు ను దొంగిలించుకుని వెళ్లారు. మాలత్ సోముల ఫిర్యాదు మేరకు జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# ప్రమాదాలకు అడ్డగా మారిన టేకులపల్లి ఎక్స్ రోడ్ సెంటర్






**టేకులపల్లి,జనవరి 11,ప్రజాజ్యోతి:**

మండలకేంద్రంలోని ప్రధాన కూడలి అయిన టేకులపల్లి ఎక్స్ రోడ్ సెంటర్ ప్రమాదాలకు అడ్డగా మారిన ఆటో స్టాండ్ ఎన్నిసార్లు పోలీసులు హెచ్చరించినా గాని, జరిమానా విధించిన మారని వైనం, ఇదే కూడలి నుంచి కెఓసి బొగ్గు లారీ తిరుగుతాయి. ప్రమాదాలు జరుగుతాయని తెలిసి కూడా ఆటో చోదకులు సెంటర్లో టాపిక్ అంతరాయం కలిగించుకుంటూ , అటు వ్యాపారులను, ఇటూ ప్రజలను ఇబ్బంది పెడుతూ ప్రజలను ప్రమాద బారిన పడేటట్టు చేస్తున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. మూల మలుపులో ద్విచక్ర వాహనం తిప్పడానికి కూడా స్థానం లేకుండా ఆటోలో ఆపుతున్నారు అని ప్రజలు ఆరోపించారు. రోడ్డులో రాకపోకలు పెద్ద ఎత్తున జరుగుతూ ఉంటాయి. ఈ మూలమలుపు రోడ్ మార్గాన ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఇంటికి వెళ్తామా అని నమ్మకం లేని పరిస్థితి నెలకొని ఉంది అని స్థానిక ప్రజలు ఆరోపించారు. శనివారం రోజు టేకులపల్లి లో వారపు సంత జరుగుతుంది విపరీతమైన ట్రాఫిక్ ఏర్పడుతుంది అయినా కానీ ఆటోలు వాళ్లు ఇష్టారాజ్యముగా ఆటాలను రోడ్లపై ఆపుతూ సామాన్యక ప్రజానీకాన్ని ఇబ్బంది పెడుతున్నారు అని ప్రజల ఆరోపిస్తున్నారు. మద్యం సేవించి కూడా ఆటోలు నడుపుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారిపై విపరీతమైన ట్రాఫిక్ పెరిగి పెరిగిపోతున్న రోడ్డు వెడల్పుకు చాలా ఆలస్యం అవుతున్న ఎంతోమంది ప్రమాదాల బారిన పడుతున్నారు. వాస్తవానికి ఆటోలు అతి జాగ్రత్తతో నడిపిన గాని వారి ప్రాణాలకు ఎటువంటి గ్యారెంటీ లేదు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఎవరిని ఇబ్బంది పెట్టకుండా, ప్రమాదాల బారిన పడకుండా ఆటోలను సన్మార్గంలో నడపాలని ప్రజల ఆరోపిస్తున్నారు.

**టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ ను వివరణ కోరగా....**

టేకులపల్లి సెంటర్ లో ఆటోలు స్థానిక ప్రజలకు ఇబ్బంది పడే విధంగా వ్యవహరిస్తే ఆటో యజమానిలపై, డ్రైవర్లపై చట్టపైనమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

**భద్రాచలం, జనవరి 11 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామి వారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఇదిలా ఉండగా ఆదివారం కృతిక దీపోత్సవం సందర్భంగా నిత్యకల్యాణం ఉండదని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు.



# ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**దమ్మపేట,జనవరి11(ప్రజాజ్యోతి ):**

దమ్మపేట ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ ల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం మధ్యాహ్నం 3గంటలకు మండల కేంద్రంలోని గాంధీబొమ్మ సెంటర్ లో రంగవల్లికల పోటీలను నిర్వహించనున్నట్లు ఆయా సంఘాల నాయకులు దారా ప్రసాద్, మండవల్లి సురేష్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలలో ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా రూ.5116,రూ.3116,రూ.2116లను మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు లు స్పాన్సర్ షిప్ చేస్తున్నారని అన్నారు. ఈ పోటీలలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి బహుమతి అందజేయబడుతుందని సంఘాల నాయకులు తెలియజేశారు.

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**టేకులపల్లి, జనవరి 11 ప్రజాజ్యోతి:**

అయ్యప్ప మాలదారులు 41 రోజుల కఠిన దీక్షను ముగించుకొని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దర్శనానికై వెళ్లడానికి ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. బోరింగ్ తండా అయ్యప్ప స్వాములు, కిషన్ స్వాముల ఇరుముడి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై ఇరుముడి స్వాములకు పూలమాలలు వేసి స్వాములకు పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్, బానోత్ రవి పాల్గొన్నారు.

# మారు పేర్లు సవరించాలి

### –విజిలెన్స్ కేసులు పరిష్కరించాలి

### మంద నరసింహారావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేబీసీసీఐ, సభ్యులు

**కొత్తగూడెం సింగరేణి, జనవరి 11 ప్రజాజ్యోతి :**

సింగరేణిలో మారుపేర్లతో ఉద్యోగంలో చేరిన కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని సింగరేణి కాలనీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు. శనివారం సెంట్రల్ వర్క్ షాప్ గేట్ మీటింగ్లో నరసింహారావు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం లో చేరడానికి ఇబ్బంది పడుతున్న తరుణంలో మారుపేర్ల తో సింగరేణిలో చాలా ఉద్యోగాలను సంపాదించుకున్నారు . అలాంటి కార్మికులు ఈ రోజున సంస్థకు ఉత్పత్తిలో, రాష్ట్ర ప్రగతిలో సర్వీస్ ను అందించిన కార్మికులు ఈ రోజున ఆధార్ కార్డు లింక్ చేసే తరుణంలో ఇబ్బందులకు గురవుతున్నారని అట్టి సమస్యను పరిష్కరించాలని గత పదేళ్లుగా కోరుతున్న కూడా సమస్య పరిష్కారం కావడంలేదని అన్నారు. 2020 ఆగస్టులో ఏఐటియుసి, ఐఎన్ టియుసి, సిఐటియు, హెచ్ ఎంఎస్గ,బిఎంఎస్, ఐదు జాతీయ కార్మిక సంఘాలు టీబీజీకేఎస్ సంఘం కూడా ఈ సమస్యపై ఏకాభిప్రాయానికి వచ్చి యాజమాన్యంతో ఒక ఒప్పందానికి వచ్చి ,ఒక కమిటీని వేసి సమస్య పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు సమస్య సమస్యగానే మిగిలిందని దీనివల్ల చాలామంది కార్మికులు రిటైర్డ్ అవుతూ పెన్షన్ తీసుకునే తరుణంలో ఇబ్బందులకు గురవుతున్నారని , ఉద్యోగంలో ఉన్నవారు ఇబ్బందులతో ఆవేదనకు లోనౌవుతున్నారని, కొన్ని కేసులు విజిలెన్స్ కు పంపించడంతో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇలాంటి కేసులను ఒక్కసారి యాజమాన్యం ఆలోచించి మారుపేర్లు సవరించాలని కోరారు. భవిష్యత్తులో ఎలాంటి చిక్కులు రాకుండా వారికి న్యాయం చేయాలని అన్నారు. బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ సొంతింటి పథకం అమలు చేస్తే అలవెన్సుల పై ఇన్కమ్ టాక్స్ సమస్య కూడా పరిష్కరించబడుతుందని, ప్రభుత్వానికి , యాజమాన్యానికి, కార్మికులకు లాభం చేకూరుతుందని సంస్థ ప్రతిష్ట మరింత పెరుగుతుందనేసి తెలిపారు. ఇందుకు సంబంధించిన అట్టి వివరాలు రాష్ట్రమంత్రులకు ,సింగరేణి యాజమాన్యానికి సమర్పించడం జరిగిందని తెలియజేశారు. బ్రాంచ్ అధ్యక్షులు గాజుల రాజారావు, వై వెంకటేశ్వరరావు, కొత్తపల్లి రమేష్ బాబు, గడల నరసింహరావు నాజర్, శశికిరణ్ పాల్గొన్నారు.



# అగ్ర నాయకులకు ఘన స్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ నాయకులు

## మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారే, ఎంపీ ఆర్.ఆర్.ఆర్ పర్యటనలో "రవి" తేజం





**అశ్వారావు పేట, జనవరి 11, ప్రజాజ్యోతి:**

గిరిజన అభివృద్ధి ధ్యేయంగా చూసుకుంటూ ఏర్పాటుచేసిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు హాజరైన వ్యవసాయ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అశ్వారావు పేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి లకు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుంపుల రవితేజ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని యూత్ కాంగ్రెస్ నాయకులకు మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారే, ఎంపీ రామసహాయం సూచించారు. కార్యక్రమం ఆధ్యాంతం యువజన కాంగ్రెస్ నాయకులు నిబద్ధతగా నాయకులకు సహకరించిన తీరుకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు సైతం యువజన కాంగ్రెస్ నాయకులను గుంపుల రవితేజని అభినందించారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నంశెట్టి మహేష్, ములకలపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోడిమే వంశీ పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రహదారి భద్రత పై అవగాహన అవసరం

### ప్రమాదాల నివారణకు నిబంధనలను పాటించాలి

### గత సంవత్సరం రోడ్డు ప్రమాదాలలో 1.50 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు.. మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాంబాబు

**అశ్వారావు పేట, జనవరి 11, ప్రజాజ్యోతి:**

రహదారి భద్రత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వాహనాలను నడిపేటప్పుడు ,రహదారులను దాటే సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా జాగ్రత్తలు తీసుకొని ఎవరికి వారు స్వీయ నియంత్రణ పాటించటం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాంబాబు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలలో భాగంగా నియోజకవర్గ కేంద్రంలోని గుడ్ న్యూస్ స్కూల్ లో రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు రోడ్డు భద్రతపై ముగ్గుల పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందించారు ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ప్రజలకు రహదారుల ప్రమాదాలు, నివారణ పై అవగాహన కల్పించేందుకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను జనవరి ఒకటి నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. గత సంవత్సరం దేశవ్యాప్తంగా 5 లక్షల మంది రోడ్డు ప్రమాదాలకు గురికాగా 1.50లక్షల మంది ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే 50 వేల రోడ్డు ప్రమాదాలు జరిగాయని కేవలం నియమాలను పాటించకపోవడం, వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రవాణశాఖ సిబ్బంది గుడ్ న్యూస్ స్కూల్ ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.






# రామాలయంలో వైభవంగా కుడారై ఉత్సవం





**భద్రాచలం, జనవరి 11 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం కుడారై ఉత్సవాన్ని సాంప్రదాయబద్ధంగా దేవస్థానం వైదిక, అర్చకసిబ్బంది వైభవంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో 27వ రోజున కుడారైని నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా 108 గంగాలాలతో పాయసాన్నం సిద్ధం చేసి శ్రీరంగనాథునికి, గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చివరిగా ప్రసాదాన్ని స్వామివారికి నివేదన చేశారు. ఈ కుడారై ఉత్సవాన్ని భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రయంలో ఆలయ స్థలశాయి స్థానాచార్యులు, అర్చకులు, వైదిక సిబ్బంది, ఆలయ ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు.